క్లుప్తంగా

ఘనంగా లక్ష బిల్వార్చన



ఉప్పాడలో లక్ష బిల్వార్చన పూజ నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులు

కొత్తపల్లి: మండలంలోని ఉప్పాడ శివారు సుబ్బంపేటలో శనివారం రాత్రి అయ్యప్పస్వామికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. అయ్యప్ప గురుస్వామి కొడె కృష్ణ ఆధ్వర్యంలో ఈ బిల్వార్చన ఏర్పాటు చేశారు. కొత్తపల్లితో పాటు పిఠాపురం, గొల్లప్రోలు, కాకినాడ రూరల్ మండలాల్లో అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులు పాల్గొన్నారు. స్వాములు ఉదయం గ్రామంలో పెటతుల్లి ఆడుతూ గ్రామోత్సవం న్విహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

పంచారామ క్షేత్రంలో జ్యోతిర్లింగార్చన



సామర్లకోట: పవిత్రమైన పంచారామ క్షేత్రంలోని బాలాత్రిపుర సుందరి సమేత చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేశారు. కార్తిక మాసంలో దీపాలకు ప్రసిద్ధి కావడంతో ఆలయంలో లక్ష పత్రి పూజలు చేసుకున్న వారికి ఆలయ దీపారాధన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేశారు. పిండిప్రోలు సత్య వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులు లక్షపత్రి పూజలు చేసుకున్నారు. ఘనాపాటి శ్రీపాద రాజశేకరశర్మ పర్యవేక్షణలో లక్షపత్రి పూజలు జరిగాయి. ఈ మేరకు వారి పేరున స్వామి వారికి లక్ష బిల్వార్చన చేశారు. పూజల అనంతరం జ్యోతిర్లింగార్చనలో దీపాలు వెలిగించారు. ఆలయంలోని ధ్వజ స్తంభం వద్ద ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేమూరి సోమేశ్వర శర్మ, సన్నిదిరాజు వెంకన్న, అళ్లకి రాజ్‌గోపాల్, అంబిబాబు ఆకాశదీపానికి పూజలు చేశారు.

భారీ అన్న సమారాధన



అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు

సామర్లకోట: శరన్నవరాత్ర ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని స్థానిక అయోధ్య రామపురంలో ఉన్న కనకదుర్గ ఆలయంలో ఆదివారం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా ఉత్సవాలు ముగిసిన తరువాత కార్తిక మాసంలో వచ్చే ఆదివారం రోజున అన్న సంతర్పణ ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. కార్తిక మాసంలో అందరూ కలిసి భోజనాలు చేయడం వలన మంచి జరుగుతుందనే అభిప్రాయం మేరకు స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్త పైళ్ని రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని కౌన్సిలర్ బలుసు వాసు ప్రారంభించారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు పైది శ్రీనివాసు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు గుణ్ణం రాజబ్బాయి, యార్లగడ్డ చిన్ని, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అడబాల కుమారస్వామి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, రైతు సంఘ నాయకుడు కంటే బాబు తదితరులు భక్తులకు సేవలందించారు. సుమారు 8 వేల మందికి అన్నదానం చేసిన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పంచారామ క్షేత్రంలో కౌడా చైర్మన్



అమ్మవారిని దర్శించుకుంటున్న తుమ్మల బాబు

సామర్లకోట: కాకినాడ నగరాభివృద్ధి సంస్థ (కౌడా) చైర్మన్‌గా నియమితులైన తుమ్మల బాబు ఆదివారం పంచారామ క్షేత్రంలో స్వామి వారిని, అమ్మవార్లను దర్శించుకున్నారు. పెద్దాపురం వచ్చిన ఆయన తన అనుచరులతో కలిసి ఊరేగింపుగా పంచారామ క్షేత్రానికి తరలివచ్చారు. ఆలయంలోని ధ్వజ స్తంభం, ఉప ఆలయాలు, స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకున్నారు.

సినిమాలు

పిఠాపురం

వేంకటేశ్వరా థియేటర్:	క
సత్య:	అప్పుడు ఎప్పుడో ఎక్కడో
అన్నపూర్ణ:	అమరన్
పూర్ణ:	లక్కీ భాస్కర్
ఉప్పాడలో	
శ్రీనివాస థియేటర్:	లక్కీ భాస్కర్

జంక్షన్‌లో టెన్షన్

- పేరుకే సామర్లకోట ముఖ్య రైల్వే స్టేషన్
- ప్రయాణికులకు సేవలు అంతంతమాత్రం
- రిజర్వేషన్ టైమ్ కుదింపుతో ఇక్కట్లు
- ఇప్పటివరకు సీసీ కెమెరాలు లేని వైనం
- రైల్వే శాఖ తీరుపై ప్రజల మండిపాటు

బుల్లెట్ ట్రైన్‌ను పట్టాలెక్కిస్తున్నామంటూ ఓ వైపు రైల్వే శాఖ గొప్పలు చెప్పుకొంటోంది. మరోవైపు రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు కనీస మౌలిక సేవలు, సదుపాయాలు కల్పించడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది. సాధారణ, చిన్న రైల్వే స్టేషన్ల మాట పక్కన పెడితే.. విజయవాడ–హౌరా లైన్‌లో జిల్లాలోనే ముఖ్య కూడలిలో ఉన్నటువంటి సామర్లకోట రైల్వే స్టేషన్‌లో కనీసం రిజర్వేషన్, ఎంక్వైరీ కౌంటర్లు సక్రమంగా పనిచేయకపోవడంపై ప్రయాణికులు తీవ్రంగా మండిపడుతున్నారు.



సామర్లకోట రైల్వే స్టేషన్

సామర్లకోట: జిల్లాకు ముఖ్య కూడలి ప్రదేశంగా స్థానిక రైల్వే స్టేషన్‌కు పేరుంది. అయితే పేరుకు మాత్రమే సామర్లకోట రైల్వే జంక్షన్‌గా ఉందని, ప్రయాణికులకు మాత్రం సేవలు పూర్తి స్థాయిలో అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాకినాడ, ఏలేశ్వరం, పిఠాపురం, ప్రత్తిపాడు, కిర్లంపూడి, పెద్దాపురం ప్రాంతాల నుంచి విశాఖపట్నం, విజయవాడ వైపు ప్రయాణం చేసే ప్రయాణికులు సామర్లకోట రైల్వే స్టేషన్‌కు రావలసి ఉంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రైల్వే స్టేషన్ బస్సు కాంప్లెక్స్‌లు ఎదురెదురుగా ఉండటంతో, ప్రయాణికులు సులభంగా గమ్యాలకు చేరుకుంటున్నారు. రైల్వే స్టేషన్‌లో రిజర్వేషన్ బుకింగ్, ఎంక్వైరీ కౌంటర్లతో పాటు, సాధారణ బుకింగ్ కౌంటర్లు ఉన్నాయి. రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్, ఎంక్వైరీ కౌంటరు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు పని చేసేవి. దాంతో దూర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు సామర్లకోటకు వచ్చి రిజర్వేషన్ టిక్కెట్లు తీసుకుంటారు.

కుదించిన రిజర్వేషన్, ఎంక్వైరీ కౌంటర్లు

రిజర్వేషన్, ఎంక్వైరీ కౌంటర్ల సమయం కుదించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 వరకు, తిరిగి సాయంత్రం 4.30 నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే ప్రస్తుతం పని చేస్తున్నాయి. దాంతో దూర ప్రాంతాల నుంచి భోజనాలు చేసి, రిజర్వేషన్ టిక్కెట్ల కోసం వచ్చే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైళ్ల సమాచారం తెలుసుకోవాలని ప్రయత్నం చేసే వారికి అసంతృప్తి మిగులుతోంది.

సహకరించని ఉద్యోగులు!

ఎంక్వైరీ కౌంటర్లు మూసి వేసి ఉండటంతో సాధారణ బుకింగ్ కౌంటర్లలో ఉద్యోగులు సమాధానం సక్రమంగా ఇవ్వకపోవడంతో ప్రయాణికులు శాపనార్థాలు పెడుతూ వెనుదిరుగుతున్నారు. రిజర్వేషన్ టిక్కెట్ కౌంటరు వద్దకు వెళ్లి వచ్చే సమయానికే వాహనాల పార్కింగ్ ఫీజు చెల్లించాల్సి వస్తోందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో సామగ్రి చోరీకి గురవుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. సీసీ కెమెరాలు ఉంటే, కొంతవరకు సామాన్లకు భద్రత ఉంటుందని అంటున్నారు.



ఉదయం 11.30 తర్వాత మూతపడిన రిజర్వేషన్ కౌంటర్

నిరాశ తప్పడం లేదు



ప్రతిరోజు మధ్యాహ్నం 12 దాటిన తరువాత అనేక మంది ప్రయాణికులు రిజర్వేషను టిక్కెట్ల కోసం రైల్వే స్టేషన్‌కు వస్తున్నారు. అయితే అప్పటికే రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ మూసి వేసి ఉండటంతో నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. సమాచారం తెలుసుకోవడానికి ఎంక్వైరీ కార్యాలయం కూడా మూసేస్తున్నారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని రైల్వే శాఖ ప్రచారం మాత్రం బారీగా చేస్తోంది. రిజర్వేషన్ బుకింగ్ ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు పని చేసేలా చూడాలి.

– వర్రే రవి, ప్రయాణికుడు, సామర్లకోట

ఉద్యోగులను తగ్గించడం వల్లే..



రైల్వేలో ఉద్యోగుల సంఖ్యను కుదించడంతో రిజర్వేషన్, ఎంక్వైరీ బుకింగ్ కౌంటర్ల సమయం తగ్గించాల్సి వచ్చింది. రైల్వే స్టేషన్ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి అనుమతి వచ్చింది. వైరింగ్ పనులు పూర్తయ్యాయి. రెండు నెలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. రైల్వే జంక్షన్ కావడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసుల నుంచి ఒత్తిడి వస్తోంది.

– ఎం రమేష్, మేనేజర్, సామర్లకోట రైల్వే స్టేషన్

అమలుకు నోచుకోని ఎన్నికల కోడ్



కొండెవరంలో తొలగించని ఫ్లెక్సీ

కొత్తపల్లి: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో గ్రామాల్లోని ఫ్లెక్సీలను తొలగించాలని పంచాయతీ సిబ్బందికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ గ్రామస్థాయి అధికారులు మాత్రం ఎన్నికల కోడ్‌ను గాలికి వదిలేస్తున్నారు. మండలంలోని కొండెవరంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా ఫ్లెక్సీలను తొలగించకుండా వదిలేశారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

నూకాలమ్మ ఆలయంలో దీపాలంకరణ



నూకాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఆలయంలో జరిగిన దీపోత్సవం

సామర్లకోట: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని స్థానిక నూకాలమ్మ ఆలయంలో ఆదివారం రాత్రి ఆలయ ధర్మకర్త వల్లూరి బుల్లియ్య ఆధ్వర్యంలో దీపాలంకరణ చేశారు. ప్రతి ఏడాది నూకాలమ్మ ఆలయంలో దీపాలంకరణ చేస్తారు. ఈ ఆలయ పారాయణ కమిటీ, ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో దీపాలంకరణ ఏర్పాటు చేశారు. యార్లగడ్డ బోసు దంపతులు పీటలపై కూర్చుని పూజలు చేశారు, ఆలయ ధర్మకర్త వల్లూరి బుల్లియ్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పారాయణ కమిటీ ఆధ్వర్యంలో పారాయణ చేశారు. ఆలయ అర్చకుడు సాయి పూజలు నిర్వహించారు. ప్రముఖులు వల్లూరి బుల్లియ్య, యార్లగడ్డ శ్రీనివాసు, సత్తి అరుణ, మద్దాలి శ్రీను భక్తులకు సేవలందించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



31 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

పిఠాపురం: స్థానిక ఓబీఎస్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన 1992–1993 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 31 ఏళ్ల తరువాత పిఠాపురం మండలం విరవాడ రోడ్డులోని ఒక తోటలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తాము చదువుకొనే రోజుల్లో గురువులు, స్నేహితులతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకున్నారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. తమకు చదువు చెప్పి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన గురువులను సత్కరించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం గురువులు ఆశీస్సులు తీసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తీరంలో వనభోజనాల సందడి

- ఉప్పాడ బీచ్‌లో వన సమారాధనలు
- కడలి కెరటాల్లో కేరింతలు కొట్టిన చిన్నారులు, యువత
- ఆటపాటలతో సందడి



పర్యాటకులతో సందడిగా మారిన సాగర తీరం

కొత్తపల్లి: కార్తిక మాసం రెండో ఆదివారం కావడంతో వనసమారాధనలు ఊపందుకున్నాయి. మండలంలోని ఉప్పాడ సాగరతీరానికి పర్యాటకులు పోటెత్తారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తీర ప్రాంతానికి చేరుకుని వనభోజనాలు నిర్వహించారు. సెలవు రోజు కావడంతో యువత, విద్యార్థులు స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులతో కలసి బీచ్‌కు వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. కడలి కెరటాల్లో కేరింతలు కొడుతూ ఆటలాడటంతో సాగర తీరం క్రీడామైదానంగా మారిపోయింది.

సందడే.. సందడి

కాకినాడ సమీపంలోని వాకలపూడి లైట్ హౌస్ నుంచి ఉప్పాడ బీచ్ రోడ్డు వరకూ పర్యాటకుల వాహనాలతో బీచ్‌రోడ్డు నిండిపోయింది. సుమారు ఐదు కిలో మీటర్ల మేర ఉన్న ఈ తీర ప్రాంతంలో ఎక్కడ చూసినా పర్యాటకుల సందడి కనిపించింది. ఆదివారం కావడంతో ఉదయం తుని సమీపంలోని లోవ తలుపులమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు మధ్యాహ్నం తీర ప్రాంతానికి చేరుకున్నారు. పిల్లలు, పెద్దలు సాగర తీరంలో కేరింతలు కొట్టారు.

తీరంలో దూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులకు నీడలేకపోవడంతో టెంట్లు వేసుకుని సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఆటల పోటీలు, డ్యాన్స్, పాటల పోటీలు, పరుగు పందేలు తదితర క్రీడలతో బీచ్ హోరెత్తింది. క్రీడల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు.

వసతుల లేమితో ఇక్కట్లు

తీర ప్రాంతంలో ఎక్కడా సరైన వసతులు లేకపోవడంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తీర ప్రాంతంలో ఉన్న సరుగుడు తోటలు, బెంచీలు తొలగించడంతో పర్యాటకులు కూర్చోవడానికి అవకాశం లేకుండా పోయింది. కనీసం తాగేందుకు మంచినీరు లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని పర్యాటకులు వాపోయారు. ఉప్పాడ తీరాన్ని పర్యాటక ప్రాంతంగా అభివద్ది చేయాలని, ప్రమాదకరమైన ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు. బీచ్ రోడ్డులో పర్యాటకులు వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



కెరటాల్లో కేరింతలు కొడుతున్న పర్యాటకులు



తీరంలో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులు

13న కార్తిక వన సమారాధన

సామర్లకోట: పిఠాపురం రోడ్డులో ఉప్పువారి సత్రం ఆవరణలో ఈ నెల 13వ తేదీన కార్తిక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు సత్రం వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పు సత్యనారాయణ ఆదివారం ఇక్కడ తెలిపారు. కార్తిక మాసంలో వచ్చే క్షీరాబ్ధి ద్వాదశి (శిల్కు ద్వాదశి)ని పురస్కరించుకుని ప్రతి ఏడాది సత్రం స్థలంలో ఉన్న రావి ఉసిరి చెట్టుకు పూజలు చేసి, అన్న సమారాధన నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఇందులో భాగంగా బుధవారం శిల్కు ద్వాదశిని పురస్కరించుకుని కార్తిక వన సమారాధన ఏర్పాటు చేసినట్టు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి. అన్న ప్రసాదం స్వీకరించాలని కోరారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం – న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా – సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య – బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి – బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి – చెన్నైసెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నైసెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి – తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రగాచి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగుళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగుళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగుళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కొయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రుఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకులం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55